

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 14 | డిసెంబర్ | 2025 | పేజీలు : 10







# ప్రథమ పౌరుడు ఎవరో!



**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 13, మేజర్ న్యూస్:** రెండో విడత పంచాయతీ ఎన్నికలకు అంతా సిద్ధమైంది. ఆదివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. మధ్యాహ్నం 2 గంటల కు కౌంటింగ్ చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు. సాయంత్రం నాలుగైదు గంటలకు విజేతలు ఎవరో తేలనుంది. పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణి కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ , రిసెప్షన్ కేంద్రాల ద్వారా పోలింగ్ సామాగ్రి ఆయా మండలాల్లోని మిగతా 2లో..

- నేడే రెండో విడత పంచాయతీ ఎన్నికలు
- ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్
- రెండు గంటల నుండి సర్పంచ్, వార్డు స్థానాలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం
- ఆ తరువాత ఫలితాలు వెల్లడి
- డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి పోలింగ్ కేంద్రాలకు చేరిన సామాగ్రి , సిబ్బంది
- ఓటర్లను ఆకట్టుకునేలా గ్రీన్ పోలింగ్ కేంద్రాలు
- అభ్యర్థుల్లో టెన్షన్

## గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

- కొత్తగూడ ను మోడల్ మండలంగా చేస్తా
- హామీలు నెరవేరుస్తాం మరింత అభివృద్ధి చేస్తాం
- సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో మంత్రి సీతక్క



**కొత్తగూడ డిసెంబర్ 13 (మేజర్ న్యూస్ (సూర్య):** అభివృద్ధిని చూసి ఓటేయాలని నాపై నమ్మకంతో ఓటేస్తే మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతామని గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటామని మంత్రి సీతక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను మిగతా 6లో..




## నేడు రెండో విడత పోలింగ్

- జిల్లాలో మూడు మండలాల్లో ఎన్నికలు...ఎవరికి పట్టం - ఎవరికి నిరాశ?
- సాయంత్రమే వెలువడనున్న ప్రజల తీర్పు
- ఎవరి ఆశలు ఫలిస్తాయోనని ఎదురుచూపులు..?

**ములుగురూరల్, డిసెంబర్ 13,మేజర్ న్యూస్ సూర్య :** ములుగు జిల్లాలో రెండో విడతగా ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్ మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీలకు ఆదివారం పోలింగ్ జరుగనుంది. ఉదయం ప్రారంభమైన ఓటింగ్ మద్యాహ్నం 1 గంట వరకు కొనసాగనుండగా, పోలింగ్ పూర్తయ్యాక వెంటనే ఓట్ల లెక్కింపు చేపట్టి మిగతా 2లో..

## భార్యను హతమార్చి.. భర్త ఆత్మహత్య...



- గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య కొనసాగుతున్న ఘర్షణ
- భార్య వేధిస్తుందని వీడియో విడుదల చేసిన భర్త
- సీతారాంపురం గ్రామంలో విషాద ఘటన
- ఘటనా స్థలాన్ని సందర్శించిన సిఐ కరుణాకర్ రావు

3లో



2లో..

## భారీ బందోబస్త్ నడుమ రెండవ విడత పంచాయతీ ఎన్నికలు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్







# ప్రథమ పౌరుడు ఎవరో

మొదటి పేజీ తరువాయి..

పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది బయలుదేరి వెళ్లారు. పోలీసు బలగాలు భద్రతను పర్యవేక్షించనున్నాయి. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగుతుందని అధికారులు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పోలింగ్ నిర్వహణ కు పోలింగ్ కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లు చేశారు. ఎన్నికలు జరిగే గ్రామాల్లో ఓటర్ల కు ఇప్పటికే ఓటర్ స్లిప్పులు పంపిణీ చేశారు. అయితే పోలింగ్ సందర్భంగా ఓటర్లు పోలింగ్ స్లిప్పులతో పాటు ఓటరు గుర్తింపు కార్డు లేదా ఆధార్ తదితర గుర్తింపు కార్డులు వెంట తీసుకెళ్లాలని అధికారులు సూచించారు.

### ఓటర్ల ను ఆకట్టుకునేలా గ్రీన్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

వరంగల్ జిల్లాలో రెండో విడతలో ఆదివారం జరగనున్న ఎన్నికలకు పలు పోలింగ్ కేంద్రాలను గ్రీన్ పోలింగ్ కేంద్రాలుగా సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రతి మండలానికి రెండు చొప్పున హరిత పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రీన్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల ను ఆకు పచ్చని తోరణాలతో స్వాగతం పలుకుతూ గ్రీన్ మ్యాట్లు వేశారు. పోలింగ్ కేంద్రాల ముందు ఓటర్ల ను ఆకట్టుకునే విధంగా ముగ్గులు వేశారు. వయో వృద్దులు, దివ్యాంగుల సౌకర్యం కొరకు వీల్ చైర్ లను ఏర్పాటు చేశారు.





### అభ్యర్థుల్లో టెన్షన్ ...

పంచాయతీ ఎన్నికల పర్వం తుది అంకానికి చేరుకోవడంతో అభ్యర్థుల్లో టెన్షన్ నెలకొంది. సర్పంచ్ పదవితో పాటు వార్డు స్థానాలకు పోటీ హోరాహోరీగా సాగింది. గెలుపు కోసం పోటా పోటీగా ఖర్చు చేశారు. కుల , యువజన సంఘాలను మచ్చిక చేసుకునేందుకు అనేక రకాల తాయిలాలు ప్రకటించారు. సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న వారు అడ్డగోలుగా ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. గెలుపే లక్ష్యంగా ముమ్మర ప్రచారం కొనసాగించిన అభ్యర్థులు ఓటరు దేవుని ప్రసన్నం కోసం చిట్టచివరి ప్రయత్నాన్ని వదలలేదు. ఇదిలా ఉంటే రెండో విడత ఎన్నికలు జరుగుతున్న గ్రామాల్లోని సర్పంచ్, వార్డు సభ్యుల కుటుంబాల్లో తీవ్ర ఆయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. ఆదివారం రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరుగుతుండటం పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు కానుండటంతో పోటీ లో ఉన్న అభ్యర్థుల గుండెల్లో గుబులు నెలకొంది. ఇన్ని రోజులు సర్వశక్తులు ఒడి ప్రచారాలు ప్రలోభాలు చేపట్టాం ఇప్పుడు ఏం జరుగుతుందో ... తీర్పు ఎలా ఉంటుందో అని తీవ్ర ఉత్కంఠ వారిలో నెలకొంది. ఉన్న ఆస్తులు తాకట్టు పెట్టాం , అమ్మకున్నాం , అప్పులు తెచ్చి ఎన్నికల్లో నిలబడ్డాం ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందో అంటూ పోటీలో ఉన్న అభ్యర్థులు తీవ్ర కలవరం చెందుతున్నారు. గెలవకుంటే ఎలా అన్న సందిగ్ధం వారిలో నెలకొంది. ఏదిఏమైనా ఈ పంచాయతీ ఎన్నికలు పోటీలో ఉన్న అభ్యర్థులకు కంటి మీద కునుకు లేకుండా చేశాయి.

## భారీ బందోబస్త్ నడుమ రెండవ విడత పంచాయతీ ఎన్నికలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: పంచాయితీ రెండవ విడత ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. నేడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ మండలాల్లో జరిగే మొదట విడత గ్రామ పంచాయితీ ఎన్నికల బందోబస్తు నిర్వహణ కోసం 1894 మంది పోలీసులను వినియోగించడం జరుగుతోందని ఇందులో ముగ్గురు డిసిపిలతో పాటు ఐదుగురు అదనపు డిసిపిలు, ఏసిపిలు, 18మంది ఇన్స్పెక్టర్లు,32మంది ఎస్.ఐలు, 120 మంది ఏ.ఎస్.ఐ, హెడ్ కానిస్టేబుళ్లు, 333, కానిస్టేబుల్, 1133, హోంగారడ్స్ 258 మంది వీరితో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్ విభాగాలకు చెందిన సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నిక వేళ అదనపు డిసిపి స్థాయి పర్యవేక్షణలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ నియమించడం జరిగిందని, ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసిపి స్థాయి అధికారిని ఇంచార్జ్ ఉంటారని తెలిపారు. రూటు మొబైల్స్ టీంలు, షాడో పార్టీలు, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక ఎస్.ఐ, ఏ.ఎస్.ఐతో పాటు హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్ళు, హోంగార్డులు విధులు నిర్వహిస్తారని, ఓటర్ల లెక్కింపు సమయంలో పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, మొబైల్ పార్టీలు నిరంతరం పెట్రోలింగ్ పోలీస్ బృందాలు పెట్రోలింగ్ నిర్వహిస్తారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఎన్నిక వేళ ఎవరైన ఎన్నికలకు విఘాతం కలిగించే విధంగా ఎలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇలాంటి చర్యలకు ఎవరైన పాల్పడుతున్నట్లుగా సమచారం అందితే తక్షణమే పోలీసులకు సమచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# నేడు రెండో విడుత పోలింగ్

ములుగురూరల్, డిసెంబర్ 13,మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లాలో రెండో విడతగా ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్ మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీలకు ఆదివారం పోలింగ్ జరుగనుంది. ఉదయం ప్రారంభమైన ఓటింగ్ మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగనుండగా, పోలింగ్ పూర్తయ్యాక వెంటనే ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. పోలింగ్ వెంటనే లెక్కింపు వెంటనే విజేతలను ప్రకటించ నుండడంతో పల్లెల్లో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. ఈ మూడు మండలాల్లో మొత్తం 52 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ జారీ కాగా, 15 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్తో పాటు 147 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 37 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ ఎన్నికలు జరుగుతుండగా, 37 సర్పంచ్ స్థానాలకు 129 మంది అభ్యర్థులు, 315 వార్డు స్థానాలకు 851 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండటంతో గ్రామాల్లో గెలుపు – ఓటములపై చర్చలు జోరుగా సాగుతున్నాయి. మొత్తం 462 పోలింగ్ కేంద్రాలలో 66,729 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసింది. సాయంత్రం వెలువడే ఫలితాలు ఎవరి రాజకీయ భవితవ్యాన్ని మలుపు తిప్పనున్నాయో వేచి చూడాల్సిందే.

### గ్రామాల భవిష్యత్తే ప్రజల తీర్పు
### మూడు మండలాల్లో హోరాహోరీ పోటీ

సంవత్సర కాలంగా ప్రత్యేక అధికారులతో సాగుతున్న గ్రామ పాలన ఇప్పుడు సర్పంచ్ ల ఎన్నికతో అభివృద్ధి దిశగా నడువనుంది. ములుగు జిల్లాలోని ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్ (ఎం) మండలాల్లో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు గ్రామ స్థాయి రాజకీయాలకు కీలకంగా మారనున్నాయి. అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలే ప్రధాన అజెండాగా మారగా, అభ్యర్థులు గెలుపు కోసం చివరి క్షణం వరకూ తీవ్రంగా శ్రమించారు. ప్రధాన రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలో




ఉండటంతో పోటీ హోరాహోరీగా సాగింది. కొన్ని గ్రామాల్లో అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఓట్లు చీలే అవకాశం ఉండగా, మరికొన్ని గ్రామాల్లో నేరుగా ముఖాముఖి పోటీ నెలకొంది. ముఖ్యంగా యువ ఓటర్లు, మహిళా ఓటర్ల పాత్ర ఫలితాలపై ప్రభావం చూపనుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ ఎన్నికల్లో వెలువడే ఫలితాలు కేవలం గ్రామ పంచాయతీలకే కాకుండా, రానున్న రాజకీయ పరిణామాలకు దిశానిర్దేశం చేయనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

### ఎవరికి పట్టం – ఎవరికీ నిరాశ?

ములుగు జిల్లాలో రెండో విడతగా ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్ మండలాల్లో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు సాయంత్రం వెలువడుతాయి. మొత్తం 37 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ ఎన్నికలు జురుగుతుండగా, పలుచోట్ల హోరాహోరీ పోటీలో గెలుపు–ఓటములు తేలనున్నాయి. అయితే ప్రజల తీర్పుతో గెలుపొందిన అభ్యర్థులు ఒక పక్క సంబరాలు చేసుకుంటే ఓటమి పాలైన వారు నిరాశచెందుతారు. సంవత్సరాల తరువాత జరిగే సర్పంచ్ పోటీలలో గెలుపొంది గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని అభ్యర్థులు తీవ్రంగా చేపట్టిన ప్రయత్నాల ఫలితం ఎవరివైపు ఉంటుందో సాయంత్రం వరకు వేచి చూడాల్సిందే.

# ఎన్నికల నేపథ్యంలో నల్లబెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల కవాత్



నల్లబెల్లి , డిసెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సిఐ సాయి రమణ, ఎస్ ఐ వి. గోవర్ధన్ ఆధ్వర్యంలో నల్లబెల్లి మండల కేంద్రంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ప్రజలు శాంతి యుత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో శాంతి భద్రతల పరిరక్షణ, ఎన్నికల పరిస్థితుల పర్యవేక్షణ కోసం వరంగల్ జిల్లా సిపి సన్ ప్రిత్ సింగ్ ఆదేశాల మేరకు, దుగ్గొండి సీఐ సాయి రమణ మార్గ దర్శకత్వంలో నల్లబెల్లి ఎస్సై గోవర్ధన్ ఆధ్వర్యంలో శనివారం నల్లబెల్లి మండల కేంద్రంలో పోలీసు అధికారులు భద్రతా దళాలతో కలిసి పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ఎన్నికలను ప్రజలు స్వేచ్ఛా, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని, ప్రతి ఓటరు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలు, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. పోలీస్ కవాత్ లో సిఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# చింతనెక్కొండ నూతన సర్పంచ్ రమేష్ యాదవ్ కు ఘన సన్మానం

పర్వతగిరి (డిసెంబర్ 13 )సూర్యా న్యూస్ : పర్వతగిరి మండలం లోని చింతనెక్కొండ నూతన సర్పంచ్ గా ఎన్నికైన గాడుదుల రమేష్ యాదవ్ ను శనివారం టిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు,పర్వతగిరి మండల సీనియర్ పాత్రికేయులు(నవతెలంగాణ) బోనాల సాంబయ్య రజిత దంపతులు రమేష్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు..ఈ సన్మాన కార్యక్రమంలో యువ మండల నాయకులు వేల్పుల రాజు యాదవ్, వార్డు సభ్యులు మానస రాజశేఖర్ మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు గాడుదుల రాజు, వంగ రాజు,గాడుదుల తరుణ్, అఖిల్, అరుణ్,అఖిల్, మెడల్ రావు,రాకేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22 నుండి 30 వరకు రాజస్థాన్ ఆజ్మీర్ యూత్ గంధం ఉత్సవాలు

## ఆజ్మీర ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు హాజీ సయ్యద్ మెహతాబ్ నియాజీ



హనుమకొండ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్, ఆజ్మీర్ లో డిసెంబర్ 22 నుండి డిసెంబర్ 30 వరకు హ జ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ 814 ఉత్సవాలు నిర్వ హిస్తున్నట్లు ఆజ్మీర ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు హా జీ సయ్యద్ మెహతాజ్ నియాజీ తెలిపారు. రాజ స్థాన్ రాష్ట్రంలోని ఆజ్మీర్ జిల్లా కేంద్రంలో ఆజ్మీర్ హజ్రత్ ఖాజా గరీజ్ నవా జ్ దర్గా ఉందని పేర్కొన్నారు. దర్గాను దర్శించుకోవడానికి దేశ నలుమూలల నుండే కాకుండా పొరుగు దేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్ ల నుండి కూడా అధిక సంఖ్య లో భక్తులు తరలి వస్తారని చెప్పారు. నమ్మకం గల వివిధ మతాల భక్తులు కూడా తమ పిల్లలకు ఉద్యోగాలు రాలేదని, పెళ్లిళ్లు జరగడం లేదని లేదని దర్గాను దర్శించుకుంటారని తెలిపారు. ముస్లీం నెల వంక కనబడిన డిసెంబర్ 22 నుండి డిసెం బర్ 30 వరకు ఉర్సు ఉత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు. భక్తులందరికి భోజనం , వసతి కల్పిస్తామని ఆజ్మీర ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు హాజీ సయ్యద్ మెహతాజ్ నియాజీ తెలిపారు.

# మూడవ విడత జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్




వరంగల్, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో ఎన్నికల సాధారణ పరిశీలకులు బాలమాయాదేవి, జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ల సమక్షంలో శనివారం మూడవ విడత పిఓ, ఓ పి ఓ ల రాండమైజేషన్ నిర్వహించారు. రాండమైజేషన్ ద్వారా గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది విధుల కేటాయింపులో మూ డవ విడత మూడవ ర్యాండమైజేషన్, ద్వారా సిబ్బందిని ఎంపిక చేయడమైనదని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మూడో విడత పోలింగ్ ఖానాపూర్, చెన్నారావుపేట్, నర్సంపేట్, నెక్కొండ నాలుగు మండలాలలో పోలింగ్ నిర్వహణలో భాగంగా 1068 పిఓలు, 1309 ఓ పి ఓ లు మొత్తం 2377 పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రక్రియను సాధారణ పరిశీలకులు బాలమాయాదేవి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ల ఆధ్వర్యంలో క్షుణ్ణంగా పరిశీలించారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డీపీఓ కల్పన, డీఈవో రంగయ్య నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ అధికారి నిర్మల తదితరులు పాల్గొన్నారు.




# భార్యను హతమార్చి.. భర్త ఆత్మహత్య

గణపురం రూరల్,డిసెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య: భార్య తనను మాన సికంగా ఇబ్బందులు పెడుతుండడంతో భరించలేక భార్యను ఉరివేసి భర్త కూడా ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని సీతా రాంపురం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది.పూర్తి వివరాల్లోకి వెలితేసీ తారాంపురం గ్రామానికి చెందిన బాలాజీ రామాచారి (52), మైలారం గ్రామానికి చెందిన సంధ్యను 2004 లొ మూడవ వివాహం చేసుకున్నాడు. మొదటి భార్య కు ఇద్దరు కుమారులు ఉన్నారు.రెండవ భార్య కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంది.దీంతో మూడో భార్య సంధ్యను వివాహం చేసుకోగా ఆమెకుఒక కుమార్తె వైష్ణవి ఉంది. రెండు నెలల క్రితం వైష్ణవి కు లాం తర వివాహం చేసుకుని వెళ్ళిపోయింది అప్పటినుండి భార్యభర్తల మధ్య మనస్పర్ధలు వచ్చాయి. దీంతో తరుచూ గొడవలు జరుగుతున్నాయి.దీంతో రామాచారికి నాలుగు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడు తున్నాడు.ఒకపక్క క్యాన్సర్ వ్యాధి మరోపక్క కన్న కూతురు ప్రేమ వివాహం చేసుకోవడంతో భార్య భర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి.ఈ క్రమంలో సంధ్య రామాచారిని టార్చర్ పెట్టడంతో మరింత గొడవలు ఎక్కువ కావడంతో భార్య సంధ్య తన తల్లిగారింటి వద్ద ఉంటోంది. తాజాగా ఈనెల 11న రామాచారి భార్య సంధ్య ఓటు వేయడానికి సీతారాంపురం వచ్చింది.దీంతో రామాచారి భార్యను బ్రతిమిలాడి ఇంట్లో ఉండమని చెప్పడంతో సంధ్య రెండు రోజులుగా ఇంట్లోనే ఉంటుంది. శుక్రవారం రాత్రి ఆమె నిద్రిస్తున్న సమయంలో భార్యను హతమార్చి తాను ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రామాచారి ఆత్మ హత్యకు ముందు రామాచారి భార్య సంధ్యను ఉరిపెట్టి





చంపిన అనంతరం తన సెల్ ఫోన్ లో వీడియోతీసి ఎస్ ఐ కిపంపించాడు.అంతేకాక స్టేటస్ లో పెట్టి తనను తన భార్య పెట్టిన టార్చర్ ను వివరిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తూ తన భార్యను ఉరిపెట్టి చంపాలని తాను కూడా ఉరి వేసుకుంటున్నట్లు ఆ వీడియోలో చిత్రీకరించాడు. ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. భార్య భర్తల మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.సంఘటన స్థలాన్ని సీఐ కరుణాకర్ రావు, ఎస్ఐ రేఖ అశోక్ రెండవ ఎస్ఐ గైకవాడ అమూల్య లు సందర్శించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి



## గ్రామాలలో శాంతి భద్రతలపై ప్రత్యేక నిఘా

### వరంగల్ పోలీస్ కమిషనర్ - సన్ ప్రీత్ సింగ్



గీసుగొండ డిసెంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య): సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.నేడు రెండవ విడత పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో శనివారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఎన్నికల సామగ్రి,పోలింగ్ బూత్ లను పరిశీలించారు.అనంతరం పోలీసు సిబ్బందికి ఎన్నికల విధులపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో పటిష్ట నిఘాను ఏర్పాటు చేశామని, పోలీస్ సిబ్బంది గ్రామాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి శాంతిభద్రతలకు విఘాతం కల్గించే వారిపై అప్రమత్తంగా ఉండాలని,రోడ్లపై ఎవ్వరు గుంపులు గుంపులుగా ఉండొద్దని సూచించారు. అనంతరం మామునూరు ఏసిపి వెంకటేష్,సీఐ విశ్వేశ్వర్,ఎస్ఐ కుమార్ ప్రత్యేక పోలీసు బలగాలతో కలిసి గ్రామంలో తిరిగారు.

### జిల్లా కలెక్టర్ - డాక్టర్ సత్య శారద

### పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన

### నేడు రెండవ విడత పంచాయతీ పోలింగ్

### గ్రామాలకు తరలివెళ్లిన ఎలక్షన్ సిబ్బంది

గీసుగొండ డిసెంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య): రెండవ విడతలో నిర్వహించునున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.శనివారం గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025 లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గీసుకొండ మండలంలోని గీసుగొండ జెడ్పిహెచ్ఎస్,సంగెం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్,దుగ్గొండి మాండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో నల్లబెల్లి మండలంలోని సుమంగళీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను కలెక్టర్ ఏర్పాట్లను





పరిశీలించారు.పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు.రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు.పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం తమకు అందజేసే సామాగ్రిని జాగ్రత్తగా క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, అదనపు సామాగ్రి ఆర్.ఓ జోనల్ అధికారుల వద్ద ఉంటుందని అవసరమైన వారు ఆయా అధికారులను సంప్రదించాలని తెలిపారు.ఫామ్ 9 ప్రకారం సిబ్బంది తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్ చెక్ చేసుకోవాలని , పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం అందించిన సామాగ్రిని జాగ్రత్తగా సీల్ చేసి డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు.సిబ్బందికి సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ప్రత్యేకంగా ట్రైనింగ్ కూడా ఏర్పాటు చేశామని వాటి ద్వారా సందేహాలను నివృత్తి చేసుకొని ఎలాంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రాం రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, ఎం పి డి ఓ లు, తహసీల్దార్లు, ఇతర ఎన్నికల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హసన్ పర్తి, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: హసన్ పర్తి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు. మండల పరిధిలో ఎన్ని గ్రామ పంచాయతీలలో పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన పిఓలు, ఓపివోలు వచ్చారా అని, పోలింగ్ సామాగ్రి పంపిణీ నిర్వహణకు ఏర్పాట్లు, రూట్ల వారీగా వాహనాల ఏర్పాట్లు, ఎన్నికల సిబ్బందికి భోజన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి వాటికి సంబంధించిన వివరాలను ఎంపీడీవో సుమన వాణి, మండల ప్రత్యేకాధికారి సంజీవరెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా బ్యాలెట్ పేపర్లు అన్ని సరిగా ఉన్నాయా లేదా చెక్ చేశారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రిజర్వ్ లో ఉన్న పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెండో విడతలో హనుమకొండ జిల్లాలో హసన్ పర్తి, ధర్మసాగర్, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో ఆదివారం పోలింగ్ జరగనుందని తెలిపారు. ఐదు మండలాల్లో 73 గ్రామపంచాయతీలు, 694 వార్డులున్నాయని పేర్కొన్నారు. రెండో విడత మండలాల్లో ఐదు గ్రామపంచాయతీలు సర్పంచ్, వార్డు, ఉపసర్పంచ్ స్థానాలు అన్నీ కలిపి ఏకగ్రీవమయ్యాయని, ఒక గ్రామంలో సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైందని అన్నారు. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో జిల్లాలోని 67 సర్పంచి స్థానాలకు , 574 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. రెండో విడతలోని పెద్ద గ్రామపంచాయతీలలో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ఆలస్యం జరగకుండా త్వరగా పూర్తిచేసే విధంగా ఎక్కువ కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రెండు వేలకు పైగా ఓటర్లు ఉన్న ప్రతి గ్రామపంచాయతీలో ఓట్ల లెక్కింపునకు మూడు కౌంటింగ్ టేబుల్స్ వేసి ఓట్ల లెక్కింపును చెపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడో విడత ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందన్నారు. ఏకగ్రీవ గ్రామపంచాయతీ లతోపాటు మొదటి విడత ఎన్నికలు పూర్తయిన మండలాల్లోనూ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందన్నారు . ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలు, సమావేశాలకు అనుమతి లేదన్నారు. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో ఐదు మండలాల్లో 18 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించామని, అక్కడ మైక్రో అబ్జర్వర్ విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. మొదటి విడత గ్రామపంచాయతీలలో ఒక వార్డు తర్వాత ఒక వార్డు కౌంటింగ్ చేయడంతో కొంత ఆలస్యం జరిగిందని, అలా కాకుండా కౌంటింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా దృష్టిని సారించినట్లు తెలిపారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికల నిర్వహణపై ఇప్పటికే శిక్షణ పొంది ఉన్నారని, ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా ఎన్నికలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. రెండో విడత ఓట్ల కౌంటింగ్ పై ప్రత్యేక దృష్టిని సారించామని, పెద్ద గ్రామాలైన ధర్మసాగర్, నాగారం గ్రామాలలో ఎక్కువ టేబుల్స్



పెట్టాలని, ధర్మసాగర్ లో ఏడు టేబుల్స్ తో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు.

### ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకోవాలి...

ఓటు హక్కు అనేది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని, ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని, పోలింగ్ కేంద్రాలలో టెంట్లు, తాగునీరు, దివ్యాంగుల కోసం వీల్ చైర్ ఏర్పాటు చేస్తున్నామని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, బిఎల్వో లు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈనెల 14వ తేదీ (ఆదివారం ) నేడు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ఉంటుందని, మధ్యాహ్నం రెండు గంటల తర్వాత కౌంటింగ్ ప్రారంభించి సర్పంచ్, వార్డు స్థానాల ఫలితాలను ఎన్నికల అధికారులు ప్రకటిస్తారని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేశారు.

# ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

### ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పని చేయాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13,మేజర్ న్యూస్ (సూర్య): గ్రామపంచాయతీ ఎన్నికలు -25 సందర్భంగా జిల్లాలో రెండవ, మూడవ విడతలలో జరగబోయే ఎన్నికలను పకడ్బందీగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల కమిషనర్ సూచనల మేరకు అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పని చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శనివారం అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో రెవెన్యూ, కె.అనిల్ కుమార్, సంబంధిత ఎన్నికల విభాగం అధికారులతో ఆయన రెండు, మూడవ విడత ఎన్నికల నిర్వహణపై కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో ఐదు మండలాలలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగాయని, రేపు జరగబోయే రెండవ విడత ఎన్నికలు అదేవిధంగా ఎన్నికల సంఘం సూచించిన ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ఎన్నికల సామాగ్రిని బ్యాలెట్ బాక్స్ లను పంపిణీ చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ వారికి



సూచించిన ప్రకారం విధులు జాగ్రత్తగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు.17వ తేదీన మూడవ విడత ఎన్నికల జరిగే మండలాలు (6) డోర్నకల్, గంగారం, కొత్తగూడ, కురవి, మరిపెడ, సిరోలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా డిస్ట్రిబ్యూషన్ , రిసెప్షన్ సెంటర్లలో భోజన వసతి,త్రాగునీరు, చైర్స్, టెంట్స్, రవాణా సదుపాయం, వైద్య శిబిరాలు, తదితర తగిన ఏర్పాట్లు చేయాలని, ముందస్తు సమాచారం అందిస్తూ ఎన్నికల సిబ్బందికి తగిన సూచనలు జారీ చేయాలని సూచించారు, పోలింగ్ బ్యాలెట్ బాక్సులు సామాగ్రి, పోలింగ్ ముందు రోజు పోలింగ్ తర్వాత భద్రత మధ్య సంబంధిత రిసెప్షన్ సెంటర్లకు తరలించాలని,పూర్తిగా పారదర్శకంగా ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం జిల్లాలో పకడ్బందీగా ఎన్నికల నిర్వహించాలని తెలిపారు, ఎన్నికలు జరిగే ప్రదేశాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని సూచించారు,పూర్తి స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేసే ఎన్నికల విజయవంతనికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, ప్రత్యేక అధికారులు,ఆరు మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సూరత్ సదస్సులో పాల్గొన్న వరంగల్ మేయర్ సుధారాణి

వరంగల్, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 13, 14 తేదీలలో గుజరాత్ రాష్ట్రం సూరత్ నగరంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మేయర్ల 116వ కార్యనిర్వహక సమావేశానికి గుజరాత్ ముఖ్యమంత్రి భుపేంద్ర పటేల్ శనివారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ తరపున మేయర్ గుండు సుధారాణి ప్రాతినిధ్యం వహించిసుస్థిర అభివృద్ధి, నగరంలో అమలు చేస్తున్న వినూత్న పారిశుధ్య అభివృద్ధి పనుల గురించి వివరించారు.ఈ సమావేశానికి సూరత్ (గుజరాత్) నగర మేయర్ దక్షేష్ మవానీ అధ్యక్షత వహించగా దేశం నలుమూలల నుండి పలు నగరాల మేయర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కాకతీయ సామ్రాజ్యం యొక్క అద్భుతమైన వారసత్వంతో సుసంపన్నమైన చారిత్రాత్మక నగరం గురించి ప్రస్తావిస్తూ,పట్టణ పారి శుధ్యాన్ని బలోపేతం చేయడంలో, స్థిరమైన వ్యర్థాల నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించడంలో వరంగల్ స్థిరమైన పురోగతి సాధిస్తోందన్నారు. మురుగునీరు మరియు మల వ్యర్థాల యొక్క శాస్త్రీయ చికిత్సను నిర్ధారించడానికి ఎఫ్ఎస్టిపి మరియు ఎస్టిపి ప్లాంట్లను నిర్వహిస్తున్నామని,క్లీన్ ఎనర్జీ చొరవలకు మద్దతు ఇస్తూ సేంద్రీయ వ్యర్థాలను బయోగ్యాస్గా మార్చడానికి బయోమెథనైజేషన్ ప్లాంట్ పనిచేస్తోందన్నారు. బయో-కంపోస్ట్ యూనిట్లు మరియు బయోగ్యాస్ ప్లాంట్లను నిర్వహిస్తోందని, నగరంలో వృత్తాకార ఆర్థిక పద్ధతులను అనుమతిస్తుందన్నారు.రీసైక్లింగ్ మరియు వనరుల పునరుద్ధరణను మెరుగుపరచడానికి ఫ్యూచర్ రిసోర్స్ రికవరీ ఫెసిలిటీ ఏర్పాటుకు ప్రణాళికలు జరుగుతున్నాయని తెలిపారు. మూలం వద్ద వ్యర్థాలను ప్రాసెస్ చేయడానికి ప్రధాన కూరగాయల మార్కెట్లలో బయోమెథనైజేషన్ యూనిట్లను ప్రారంభించామని,తడి వ్యర్థాలను కంపోస్ట్





(ఎరువు)గా మార్చడంపై పౌరులకు అవగాహన కల్పించడానికి గృహ మరియు సమాజ స్థాయిలో నిరంతర అవగాహన ప్రచారాలు నిర్వహించ బడుతున్నా యన్నారు.మల వ్యర్థాల సేకరణను క్రమబద్ధీకరించడానికి, ప్రతి 3 సంవత్సరాలకు 42 వాహనాలకు పర్మిట్లు మంజూరు చేయబడ్డాయని, సౌకర్యాలలో వ్యర్థాలను శాస్త్రీయంగా పారవేసేలా చూస్తామని తెలిపారు ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి వరంగల్ కోసం సమగ్ర భూగర్భ పారుదల, మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేయడానికి రూ.4,100 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. పనులు వేగవంతమైన వేగంతో పురోగ మిస్తున్నాయని మరియు నగరం యొక్క పారిశుధ్య మౌలిక సదుపాయాలను గణనీయంగా మారుస్తాయనినన్నారు. జాతీయ పట్టణ అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా వినూత్న సాంకేతికతలు మరియు పౌర-కేంద్రీకృత విధానా లను అవలంబిస్తూ, శుభ్రమైన, ఆకుపచ్చ మరియు స్థిరమైన వరంగల్ను నిర్మించడానికి నిబద్ధత తో కట్టుబడి ఉందని అన్నారు.మా నగరం యొక్క పురోగతిని పంచుకునే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. భారతదేశం అంతటా తోటి నగరాల నుండి నేర్చుకోవడానికి మరియు సహకార ప్రయత్నాలను బలోపేతం చేయడానికి ఎదురుచూస్తున్నామని అన్నారు. సమావేశంలో పట్టణాభివృద్ధి, నగర పరిపాలన, సుస్థిర అభివృద్ధి అంశాలపై చర్చలు జరిగాయి. ఆయా నగరాల మేయర్లు వివిధ అంశాలపై సదస్సులో మాట్లాడారు.

# ఓటేయ్యండి

### ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 13, మేజర్ న్యూస్: ఓటు హక్కు అనేది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవా లని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ॽ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.నేడు జరగనున్న రెండవ విడత పోలింగ్ కి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని, పోలింగ్ కేంద్రాలలో టెంట్లు, తాగునీరు, దివ్యాంగుల కోసం వీల్ చైర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈనెల 14వ తేదీన (ఆదివారం ) ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ఉంటుందని, మధ్యాహ్నం రెండు గంటల తర్వాత కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు

## పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

### పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన





వెంకటాపూర్, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: రెండవ విడత లో ఆదివారం నిర్వహిం చునున్న గ్రామపంచా యతీ ఎన్నికలను సమర్థ వంతంగా నిర్వహిం చాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవర ణలో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బం దితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు.పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం తమకు అందజేసే సామాగ్రిని జాగ్రత్తగా క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, అదనపు సామాగ్రి ఆర్.ఓ జోనల్ అధికారుల వద్ద ఉంటుందని అవసరమైన వారు ఆయా అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఫామ్ 9 ప్రకారం సిబ్బంది తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్ చెక్ చేసుకోవాలని , పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం అందించిన సామాగ్రిని జాగ్రత్తగా సీల్ చేసి డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు. సిబ్బందికి సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ప్రత్యేకంగా ట్రైనింగ్ కూడా ఏర్పాటు చేశామని వాటి ద్వారా సందేహాలను నివృత్తి చేసుకొని ఎలాంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మండల ప్రత్యేక అధికారులు, ఎం పి డి ఓ లు, తహసీల్దార్లు, ఇతర ఎన్నికల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి



మొదటి పేజీ తరువాయి..

గెలిపించాలని మండల కేంద్రంలో మంత్రి సీతక్క గుంజేడు ముసలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచారంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా పాలనలో ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ప్రజలు సంతృప్తికంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలోని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలతో పాటు ప్రభుత్వమే పెట్టుబడి పెట్టి విద్యుత్ ప్లాంటు ఉత్పత్తి ఆర్టీసీ బస్సులను కేటాయించి మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అలాగే సన్నబియ్యం పథకం విద్యుత్ సబ్బిడి గ్యాస్ వడ్డీ లేని రుణాలు సన్న వడ్లకు బోనస్, మొదలగు అంశాలపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డితో ఎంతో అభివృద్ధిలో రాష్ట్రం దూసుకుపోతుందని ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఈ ప్రజా ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి జరగాలంటే స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి సీతక్క అన్నారు .అలాగే ఇంతకుముందు టిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదు అని తెలియజేశారు. ఇప్పటికే మండల కేంద్రంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని,మీ గ్రామాలలో గ్రామపంచాయతీ నుంచి మరి ఏమేం కావాలనేది నా సంతకమే అవసరం ఉంటది. కొంతమంది కొత్త కొత్త మాటలు చెబుతున్నారు అది ఏది జరగదు అంతిమంగా పంచాయతీల శాఖ మంత్రిగా అభివృద్ధి చేస్తాను. ఈ గ్రామంలో నుంచి పుట్టి పెరిగి ఆనాటి యువత కోసం ముందుకొచ్చిన యువకుడిగా సేవ చేసినందుకు భాగ్యమ్మ కుమారుడు రణధీర్ కు అవకాశం ఇచ్చారు. ఇప్పుడు భాగ్యమ్మ అందరితో కలిసిమెలిసి ఉండే సౌమ్యురాలును గెలిపించాలని, బి ఆర్ఎస్ గవర్నమెంట్లో ఈ మండలంలో ఎక్కడ కూడా ఇల్లు ఇయ్యలే... మైలారం తండాకు పోయే దారిలో ఒక 20 ఇళ్ళు ఇచ్చిర్రు కొత్తగూడ మండలానికి 500, గంగారం మండలానికి 500, మొత్తం నియోజకవర్గానికి 5000 ఇందిరమ్మ ఇండ్లు తీసుకొచ్చినం. ఇంకా వస్తాయని తెలుపుతూ... వడ్డించటోడు మనోడు ఉంటే మనం ఎక్కడ కూర్చున్న వస్తది అట్లనే అక్కడ పైన ఉన్న ఇక్కడ మరి ఇక్కడ కూడా ఊర్లో పనిచేసి మీకు అందరికీ దగ్గరగా ఉండే వ్యక్తులు కావాలి చిన్న చిన్న సమస్యలు ఉంటే దయచేసి పట్టించుకోకండి గతంలో మనం అధికారం లేకపోవడంతోటి కొన్ని పనులు కాలేదు. త్వరలో మండలంలో డిగ్రీ కాలేజీ కూడా రాబోతుంది. కానీ భాగ్యమ్మ ఇప్పుడు నేను పైన ఉన్నందుకు పంచాయతీలకు మంత్రిగా గ్రామపంచాయతీలో మన బాధ్యత ఉంటే కచ్చితంగా అద్భుతంగా మోడల్ మండలగా చేస్తాం. మండలంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి జరుగుతుంది ఇది నా బాధ్యత. చుట్టుపక్కల గ్రామాలు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలను అద్భుతంగా డెవలప్ చేసే బాధ్యత నాదేనని, ఈరోజు మాటలు చెప్పి పోయేదాన్ని కాదు ఆరోజు మాట ఇచ్చినం కాబట్టే ఈరోజు ఎక్కడెక్కడ వాగులున్నాయి అక్కడ బ్రిడ్జిలు





కడుతున్నాం. ఎక్కడెక్కడ ఇబ్బంది ఉంది అక్కడ ఆ పనులు చేస్తున్నాం. ఇచ్చినమాటనిలబెట్టుకుంటాం కొద్దిగా టైం పట్టొచ్చుగానీ చేసుడు మాత్రం పక్కా... యువత, మహిళలు, పెద్దలు పార్టీ నాయకులు అందరు ఐక్యంగా మండలాన్ని బాగా చేయాలి.మీగ్రామపంచాయతీ మోడల్ విలేజ్ గా చేయాలని నేను కలగంటున్నా నా కోరిక. మండల కేంద్రం 12 కోట్లతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నాం. మండలాన్ని అభివృద్ధితో వ్యాపారాలు పెరిగి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. మండల గ్రామపంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా భాగ్యమ్మకు అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం మండలంలోని కొత్తపల్లి, పోగుల్లపల్లి, ఓటాయి, జంగవానిగూడెం, ఎద్దులపల్లి గోవిందా పూర్ పెగడపల్లి దుర్గారం రామన్నగూడెం వేలుబెల్లి వివిధ గ్రామాలలో లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ లువార్డ్ మెంబర్ల అభ్యర్థుల గెలుపు కోసం మంత్రి సీతక్క ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య,చల్ల నారాయణరెడ్డి, సుంకర బోయిన మొగిలి, బానోత్ విజయ రూప్సింగ్, ఇరుప రాజేశ్వర్ కర్ర జనార్దన్ రెడ్డి, వీరినేని వెంకటేశ్వరరావు, నోముల ప్రశాంతి యాదవ్, యాదగిరి కిరణ్ కుమార్, బోయినేని ప్రశాంత్ రెడ్డి, చొప్పరి కుమారస్వామి, గద్ద అశోక్, నూనావత్ ఈరన్న, మల్లెల రణధీర్, మండలంలోని ఆయా గ్రామాలలోని సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్లు,జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

**సమయపాలన పాటించాలి అధికారులు దిశా నిర్దేశం**

**లేదంటే చర్యలు తప్పవు**

**పొరపాటు జరిగితే సహించేది లేదు**

తరిగొప్పుల డిసెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్పంచ్ ఎన్నికలునేడు జరిగే రెండవ విడత పోలింగ్ జరిగే గ్రామాలలో అధికారులు నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం కల్పించకూడదని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు శనివారం రోజున తరిగొప్పుల మండల కేంద్రంలో ఎన్నికల అధికారులతో మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ సిబ్బంది సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. ఎన్నికల అధికారులు సూచించిన సమయానికే డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, మధ్యాహ్న భోజనం అనంతరం పోలింగ్ మెటీరియల్ ను తీసుకోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలని అన్నారు.చెక్ లిస్టుకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర





సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, అనంతరం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను సరి చూసుకోవాలనీ ఎన్నికల అధికారులకు మార్గనిర్దేశం చేశారు. సీటింగ్ అరేంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి వాటిని నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఓటింగ్ విషయంలో గోప్యత నూటికి నూరు శాతం అమలు జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల విధులలో అనవసర పొరపాట్లకు ఆస్కారం కల్పిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగి గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా పూర్తయ్యేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు పోలింగ్ అధికారులు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# సజావుగా రెండవ విడత ఎన్నిక

## బాధ్యత యుతాంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ : నేడు రెండవ విడత ఎన్నికల సందర్భంగా జనగామ, బచ్చన్నపేట, నర్మేట్ట, తరిగొప్పుల మండలాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో జరుగుతున్న మెటీరియల్ పంపిణి ని సరిగ్గా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్౯ అన్నారు. జనగామ, బచ్చన్నపేట మండల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ శనివారం సందర్శించి మెటీరియల్ పంపిణి ప్రక్రియ ను పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు తాగునీటి వసతి, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులను పరిశీలించారు పీ.ఓ, ఓ.పీ.





ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ తెలిపారు సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని ఆర్ఓలకు, మైక్రో అబ్సర్వర్ లకి కలెక్టర్ సూచించారు. కార్యక్రమం లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్, మండల స్పెషల్ అధికారి, ఎంపీడీఓ, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు





## బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. పోలీస్ కమిషనరేట్లో సివిల్ ఎస్సలుగా పదోన్నతి పొందిన సుదర్శన్ రెడ్డి, రవీంద్రచారి, యాదగిరి, కృష్ణమూర్తి, అజిదుద్దీన్, ఉప్పలయ్య, సారంగపాణి, రాజేశ్వరి సీపీని శుక్రవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అప్పగించిన పనులను సమర్ధవంతంగా పనిచేయాలని పేర్కొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమలు




హనుమకొండ టౌన్, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల నిర్వహణలో భాగంగా ఈ నెల 14వ తేదీ ఆదివారం అనగా నేడు వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల పరిధిలో జరిగే రెండవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ జరిగే ప్రాంతాల్లో శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బి.ఎన్.ఎస్. ఎస్ సి. ఆర్. పిసి 163 ప్రకారం( 144 సెక్షన్) ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులు గా చేరడం నిషేధించడం జరిగిందన్నారు. నిషేధం 13 వ తేదీ ఉదయం 6 గంటల నుండి 14తారీకు రాత్రి 8 గంటల వరకు అమలులో ఉంటుందని తెలిపారు. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# ఓటర్లను ఆకట్టుకునేలా గ్రీన్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ , డిసెంబర్ 13 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లాలో రెండో విడతలో ఆదివారం జరగనున్న ఎన్నికలకు పలు పోలింగ్ కేంద్రాలను గ్రీన్ పోలింగ్ కేంద్రాలుగా సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. జిల్లాలో రెండో విడతలో ఈ నెల 14వ తేదీన ఆదివారం జిల్లాలోని నాలుగు మండలాల్లో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రతి మండలానికి రెండు చొప్పున హరిత (గ్రీన్) పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గ్రీన్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లను ఆకుపచ్చని తోరణాలతో స్వాగతం పలుకుతూ గ్రీన్ మ్యాట్లు వేశారు. ఈ పోలింగ్ కేంద్రాల ముందు ఓటర్లను ఆకట్టుకునే విధంగా ముగ్గులు వేశారు. అదేవిధంగా వయో వృద్ధులు, దివ్యంగుల సౌకర్యం కొరకు విల్ చైర్ లను ఏర్పాటుచేశారు. ఈ




మేరకు గీసుకొండ మండలంలో గీసుకొండ, గంగాదేవిపల్లి పోలింగ్ కేంద్రాలు, దుగ్గొండి మండలంలో వెంకటాపూర్, దేశాయిపల్లి పోలింగ్ కేంద్రాలు, నల్లబెల్లి మండలంలో నల్లబెల్లి సుమంగళి ఫంక్షన్ హాల్, నందిగామ పోలింగ్ కేంద్రాలు, సంగెం మండలంలో సంగెం జడ్పీ హై స్కూల్, మొండ్రాయి పోలింగ్ కేంద్రాలు ఓటర్లను ఆకట్టుకునేలా హరిత పోలింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దినట్లు కలెక్టర్ తెలిపారు. ఆహ్లాదకరమైన, వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లను కలెక్టర్ కోరారు.



# నేడే రెండో విడత పోలింగ్



హనుమకొండ, డిసెంబర్ 13 ,మేజర్ న్యూస్ సూర్య: రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత హనుమకొండ జిల్లాలోని ఐదు మండలాల్లో ఆదివారం జరగనున్న పోలింగ్ కు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం తెలిపారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, హసన్ పర్తి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో, ఐనవోలు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్, వేలేరు, పరకాల మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాల్లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ద్వారా పోలింగ్ సామగ్రితో ఆయా మండలాల్లోని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది బయలుదేరి వెళ్లారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పోలింగ్ కేంద్రాలలో ఆదివారం జరగనున్న పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో రెండో విడతలో ఎన్నికలు

**జిల్లాలోని ఐదు మండలాల్లో**
**ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం**
**ఒంటిగంట వరకు పోలింగ్**

**మధ్యాహ్నం రెండు గంటల నుండి**
**సర్పంచ్, వార్డు స్థానాలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం**

**హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్**



జరుగుతున్న ఐదు మండలాల్లో ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు.



మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పోలింగ్ నిర్వహణకు పోలింగ్ కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

### రెండో విడత ఎన్నికలకు సంబంధించిన వివరాలు...

హనుమకొండ జిల్లాలో రెండో విడతలో ఈనెల 14న( ఆదివారం రోజున) ఐదు మండలాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో మొత్తం ఓటర్లు 1,28,315 ఉన్నారు. ఇందులో పురుషులు 62692, మహిళలు 65621, ఇతరులు ఇద్దరు ఉన్నారు. ఐదు మండలాల్లో మొత్తం గ్రామ పంచాయతీలు 73, వార్డులు 694 ఉన్నాయి. రెండో విడతలో వార్డులు, సర్పంచ్ స్థానాలు కలిపి ఏకగ్రీవ గ్రామపంచాయతీలు 5 ఉన్నాయి. ఒక గ్రామపంచాయతీకి సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైంది. ఎన్నికలు జరిగే గ్రామపంచాయతీలు 67 ఉండగా ఇందులో పోటీలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు 248 కాగా పోటీలో ఉన్న వార్డు సభ్యుల అభ్యర్థులు 1442 మంది ఉన్నారు. మొత్తం వార్డులు 694 ఉండగా ఇందులో ఏకగ్రీవమైన వార్డులు 120 ఉన్నాయి. పోలింగ్ జరిగే వార్డు స్థానాలు 574 ఉన్నాయి. ఐదు మండలాల్లో మొత్తం పోలింగ్ కేంద్రాలు 658, ప్రిసైడింగ్ అధికారులు 658,ఓపివోలు -961(మొత్తం పిఓ, ఓపిఓలు 1619), 23మంది మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు.

# పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన**

నల్లబెల్లి/దుగ్గొండి, డిసెంబర్ 13 ,మేజర్ న్యూస్ సూర్య,: రెండవ విడతలో ఆదివారం నిర్వహించునున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు- 2025 లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దుగ్గొండి మాండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో, నల్లబెల్లి మండలంలోని సుమంగళీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు.పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం తమకు అందజేసే సామాగ్రిని జాగ్రత్తగా క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, అదనపు సామాగ్రి ఆర్.ఓ జోనల్ అధికారుల వద్ద ఉంటుందని అవసరమైన వారు ఆయా అధికారులను



సంప్రదించాలని కోరారు. ఫామ్ 9 ప్రకారం సిబ్బంది తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్ చెక్ చేసుకోవాలని , పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం అందించిన సామాగ్రిని జాగ్రత్తగా సీల్ చేసి డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు. సిబ్బందికి సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ప్రత్యేకంగా ట్రైనింగ్ కూడా ఏర్పాటు చేశామని వాటి ద్వారా సందేహాలను నివృత్తి చేసుకొని ఎలాంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రాం రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, ఎం పి డి ఓ లు, తహసీల్దార్లు, ఇతర ఎన్నికల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.







# కోటగుళ్ళ లో ప్రభుత్వ వైద్యుల పూజలు



గణపురం రూరల్ డిసెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య :ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శనివారం జిల్లాలోని కాళేశ్వరం ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ సుస్మిత, మహా ముత్తారం ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సందీప్ లు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వైద్యులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

**ఎన్నికల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు**

**పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ యాక్ట్ ,144 సెక్షన్ అమలు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**





చిట్యాల, డిసెంబర్ 13 మేజర్ న్యూస్: రెండో విడత జరిగే పంచాయితీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో నియమావళి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ హెచ్చరించారు. మండలంలో రెండవ విడత ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ శనివారం మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల ఆవరణలో ఎన్నికల్లో వెళ్లే సిబ్బంది విధుల డ్యూటీ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు, ఓటర్లు సహకరించాలని కోరారు. ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు యాక్ట్ 30 అమలు,144 సెక్షన్ అమల్లో ఉంటుందని గుంపులు గుంపులుగా ఉండరాదని అన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున గొడవలకు దిగితే కఠిన చర్య లు తప్పవని హెచ్చరించారు. మండలంలోని 21 గ్రామ పంచాయతీ లో జరిగే ఎన్నికలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ చెప్పారు. ఎన్నికలు పూర్తి అయ్యే వరకు అభ్యర్థులు, రాజకీయ నాయకులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయరాదని అన్నారు. ఎస్పీ వెంట సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్ లు పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# గ్రామ అభివృద్ధి - మంచి పాలన పారదర్శకతతో ముందుకు సాగుదాం!

**బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి సోలం హోంపతి**

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 13 సూర్యా మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో వీరభద్రారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంచర్ల నాగేశ్వరావు. బట్ట నాగేందర్ బలపరిచిన వీరభద్రవరం బి ఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి సోలం ఓంపతి గెలిపించాలని ప్రజలను కోరారు ప్రచారంలో దూసుకుపోతూ ప్రజల ఆశీస్సులు, అభిమానాన్ని సొంతం చేసుకుంటున్న మన గ్రామం మన అభివృద్ధి అనే సంకల్పంతో విజయపథంలో ముందుకు వెళ్తున్న వీరభద్రవరం సర్పంచ్ అభ్యర్థి సోలం ఓంపతి గుర్తు బ్యాట్ గుర్తు మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే విశ్వాసంతో, గ్రామ అభివృద్ధి పట్లఅంకితభావంతో ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల మనస్సులు గెలుచుకుంటూ ప్ర చా రంలో దూసుకుపోతున్న మా సర్పంచ్ అభ్యర్థికి అపారమైన ప్రజా మద్దతు లభిస్తోంది.గ్రామ ప్రగతికి కట్టుబడి, సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రజల ఆశలు, అంచనాలకు నిలబడ్డ నాయకత్వం! రోజురోజుకూ పెరుగుతున్న ప్రజా సపోర్తో ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి సోలం ఓంపతి గెలుపుకు సహకరించగలరని కోరుతున్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు కార్య కర్తలు మంచర్ల నాగేశ్వరావు. బట్ట నాగేందర్ .మంచర్ల నాగరాజు. తదితరులు పెద్ద ఎత్తున సంఖ్యలో పాల్గొన్నారు



# దామెర కుంట సర్పంచ్ గా ఆశీర్వదిస్తే గ్రామాభివృద్ధి చేస్తా

**బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి**



దామెర కుంట గ్రామ సర్పంచ్ అభ్యర్థి జిల్లెల్ల సంధ్యారాణి శంకర్

కాటారం, డిసెంబర్ 13, మేజర్ సూర్య న్యూస్: దామెర కుంట గ్రామ సర్ప ంచ్ గా తనను ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి పెద్దపీట వేస్తానని సర్పంచ్ అభ్యర్థి జిల్లెల్ల సంధ్యారాణి శంకర్ అన్నారు. శనివారం గ్రా మంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఇంటింటికీ తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. మహిళలు, రైతు కూలీలు, రైతులు, యువకులతో వారు ప్రత్యేక శైలిలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సేవలు చేయాలనే సదుద్దేశంతోనే రాజకీయ అరంగేట్రం చేయడం జరిగిందన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పై తమకు స్పష్టమైన అవగాహన ఉందని వారు చెప్పుకొచ్చారు. గ్రామంలో కనీస సౌకర్యాలైన తాగు నీరు, సీసీరోడ్లు, అండర్ డ్రయినేజీ ఏర్పాటుతో పాటు అవసరమైన ప్రతి చోటా వీధి దీపాలను ఏర్పాటు చేయిస్తామ న్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించేలా వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తూ ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా కంటికి రెప్పలా చూసుకుంటామన్నారు.. తమను ఆశీర్వదించి గెలిపిస్తే నిస్వార్థంగా పని చేస్తూ గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతామని వారు పేర్కొన్నారు. గ్రామస్తులకు ఎల్లవేళలా అండగా ఉంటూ , గ్రామాన్ని అన్ని రంగాలలో సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# తాడిచెర్ల అభివృద్ధే నా ప్రథమ కర్తవ్యం

**ఫుట్బాల్ గుర్తుకు ఓటు ఆశీర్వదించండి**

**సర్పంచ్ అభ్యర్థి బండి స్వామి**





మల్హర్, డిసెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య : తాడిచెర్ల గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రథమ కర్తవ్యం అని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తాడిచెర్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థి బండి స్వామి అన్నారు. గ్రామంలో ఇంటింటికి, వాడ వాడకు విస్తృతంగా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శనివారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని గ్రామాభివృద్ధి కావాలనుకునే ప్రజలు, యువత ఆలోచించి నాన్ను గెలిపించాలని కోరారు. వార్డు సభ్యులుగా, ఉప సర్పంచ్ గా రెండు పర్యాయాలు పని చేసి ప్రజలకు సేవ చేశానని గ్రామ అభివృద్ధి, సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న తనను ఒక్కసారి సర్పంచ్ గా ఆశీర్వదిస్తే గ్రామంలోని ఓసిపి డేంజర్ జోన్ సమస్యతో పాటు, గ్రామ మౌలిక సదుపాయాలతో పాటూ వృద్ధులు, వితంతు ఫించన్లు, పారిశుధ్యం, సిసి రోడ్లు, పలు అభివృద్ధి పనులను ప్రణాళిక బద్ధంగా శాశ్వత పరిష్కారం చూపుతనని పేర్కొన్నారు. తాను గ్రామానికి సేవ చేయాలనే తపనతో సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తాడిచెర్ల ప్రజలు ఆశీర్వదించి ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని యువతకు అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

### పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన

ములుగు ప్రతినిధి, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య : జిల్లాలో రెండవ విడతలో ఆదివారం నిర్వహించునున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర ధ్వం తంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ములుగు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.





పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు.పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం తమకు అందజేసే సామాగ్రిని జాగ్రత్తగా క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, అదనపు సామాగ్రి ఆర్.ఓ జోనల్ అధికారుల వద్ద ఉంటుందని అవసరమైన వారు ఆయా అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఫామ్ 9 ప్రకారం సిబ్బంది తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్ చెక్ చేసుకోవాలని , పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం అందించిన సామాగ్రిని జాగ్రత్తగా సీల్ చేసి డిపాజిట్ చేయాలని పేర్కొన్నారు. సిబ్బందికి సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ప్రత్యేకంగా ట్రైనింగ్ కూడా ఏర్పాటు చేశామని వాటి ద్వారా సందేహాలను నివృత్తి చేసుకొని ఎలాంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మండల ప్రత్యేక అధికారులు, ఎం పి డి ఓ లు, తహసీల్దార్లు, ఇతర ఎన్నికల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



# నేటి పంచాయితీ పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి

### ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### ఎన్నికల సంఘం మార్గదర్శకాలు మేరకు సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలి

### తరలింపు ప్రక్రియను పర్యవేక్షించిన కలెక్టర్ రాహుల్ శర్మ

చిట్యాల డిసెంబర్ 13 మేజర్ న్యూస్: మండలంలో ఆదివారం జరగనున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో 14వ తేదీన జరుగనున్న పోలింగ్ నిర్వహణకు పంపిణీ చేస్తున్న మెటీరియల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చిట్యాల, భూపాలపల్లి, టేకుమట్ల, పలిమెల మండలాల్లో 82,728 మంది ఓటర్లు తమ హక్కు వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వయోవృద్ధులు, దివ్యాంగుల కొరకు వీల్ ఛైర్లు అందుబాటులో ఉంచాలని సంక్షేమ అధికారికి సూచించారు.



డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో మెటీరియల్ తీసుకున్న పిఒ, ఓపిఓ లు మెటీరియల్ జాగ్రత్తగా పరిశీలించాలని, ఏదేని కొరత ఉన్నట్లు గమనిస్తే తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించు కోవాలని సూచించారు. శనివారం సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 14వ తేదీన పోలింగ్ నిర్వహణకు ఓటింగ్ కంపార్ట్మెంట్




వంటి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం ఒంటి గంటకు పూర్తి అవుతుందని, తదుపరి 2 గంటల నుండి లెక్కింపు ప్రారంభించాలన్నారు. లెక్కింపు పూర్తి అయిన తదుపరి సాధారణ పరిశీలకుల అనుమతితో గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించాలని స్పష్టం చేశారు. పీ.ఓలు, ఓ.పీ.ఓలు అందరు హాజరయ్యారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరు కానీ సిబ్బంది వివరాలు అందచేయాలని, తదుపరి వారిపై ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలింగ్ నిర్వహణ, తదుపరి ఓట్లు లెక్కింపులో ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ సామాగ్రి తరలింపును రూటు అధికారులు పర్యవేక్షణతో పాటు పటిష్టమైన పోలీసు బందో బస్తు ఉంటుందని తెలిపారు. పోలింగ్ అధికారుల సంఖ్య 833 అదనపు (రిజర్వ్) సిబ్బంది 924మొత్తం పోలింగ్ సిబ్బంది 1757 పర్యవేక్షణ కోసం నలుగురు



జిల్లా స్థాయి అధికారులు,13 మంది జోనల్ అధికారులు, 17 మంది రూట్ అధికారులు, 26 మంది మైక్రో అబ్జర్వర్లు, 33 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ నిర్వహణ కోసం మొత్తం 769 బ్యాలెట్ బాక్సులు వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఓటరు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి మల్లేశ్వరి, ఎంపిడిఓ జయశ్రీ, తహశీల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎంపీఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

